కర్నూలు | నంద్యాల వార్త

8 నవంబర్ , 2024 శుక్రవారం పేజీలు 4

ఆలయ ప్రాంగణంలో.. ఆకాశదీపం..!

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్07, ప్రభాతవార్త

కార్తికమాసం సందర ్భంగా ్లగురువారంనాడు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించబడింది. కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజు ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది. ఆలయప్రధాన ధ్వజస్థంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పబడుతుంది. అదే విధంగా ప్రతిరరోజు కూడా ధ్వజస్థంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం దీపప్రజ్వలన, దీపారాధన జరిపించబడుతుంది. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాదులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది.

ప్రత్యర్థులైనా.. వీడని రాజకీయ చెలిమి..!

మిడుతూరు, నవంబర్07, ప్రభాతవార్త;

నిను వీడని నీడను నేను అన్న విధంగా రాజకీయంగా ఇద్దరూ ఇద్దరే..... ఇద్దరూ రాజకీయ ప్రత్యర్థులే. రాజకీయంగా ఇరువురు పదవుల కోసం పోటీపడి తెగబడి కోట్లు ఖర్చు పెట్టుకున్నారు. అనంతరం జ్ఞానోదయం అయ్యింది. ఇద్దరూ సర్దుకుపోదాం రండి అనేవిధంగా మరోసారి ఎన్నికల పోటీలో సర్పంచ్ పదవిని సగం సగం పంచుకున్నారు. ఇదంతా రోళ్లపాడు సర్పంచుల కథ. గ్రామంలో సర్పంచులుగా వెంకటరామిరెడ్డి, స్వామిరెడ్డిలు పదవులు చేపట్టారు. వారు రాజకీయ ప్రత్యర్థులుగా ఉంటారు. అవసరమైతే ఒకే పార్టీలో ఉంటారు. చివరికి ఎవరెన్ని పార్టీలు మారినా చివరకి వీరిద్దరూ ఆరంభంలో ఏ పార్టీలో ఉన్నా రాజకీయ ప్రత్యర్థులుగా మారినా, చివరకు వీరిద్దరూ ఒకే గూటిలో చేరుకుని ఒకే పార్టీ గొడుగు కింద రాజకీయ నాయకులుగా చెలామణి అవుతారు. వీరు ఇరువురు రాజకీయంగా ప్రత్యర్థులైనా గ్రామాభివృద్ధికి పాటు పడతారు. వెంకటరామిరెడ్డి, స్వామిరెడ్డిలు గతంలో వైకాపా పార్టీలో కొనసాగారు. ఇప్పుడు ఇరువురు కొద్ది నెలల తేడాతో టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు వర్గాలు వేరైనా టీడీపీ పార్టీలో కొనసాగుతున్నారు. ఏదేమైనా మాకు గ్రామాభివృద్ధి ముఖ్యమని, గ్రామాభివృద్ధికి తాము ఒకరికొకరు సహకరించుకుంటామని ఇరువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఏదేతేనేమి ఏ పార్టీ అదికారంలో ఉంటుందో రోళ్లపాడు గ్రామం ఆ పార్టీలో ఉంటుంది.

తెలంగాణ వ్యాపారులకు.. ఆంధ్రాలో అడ్డంకులు..!

- లక్కీ డిప్‌లో వచ్చిన షాపును లాగేసుకున్నారా..?
- కర్నూలు జిల్లాలో మద్యం షాపుల ఏర్పాట్లలో బెదిరింపులు
- అతి కష్టంగా షాపు ఏర్పాటు చేస్తే సీజ్ చేసిన పరిస్థితి
- హైకోర్టు ఆర్డర్‌తో దుకాణం తెరుస్తున్న వ్యాపారి
- మద్యం వ్యాపారంలో తెలంగాణ వ్యాపారులపై రాజకీయ ఒత్తిళ్లు

తెలంగాణ వ్యాపారులు ఆంధ్రాలో వ్యాపారాలు చేసుకోకూడదా? వ్యాపారం చేస్తామంటే బెదిరించారు... నానా విధాలుగా ఇబ్బందులు కల్పించారు... మాకు వచ్చిన మద్యం షాపును బలవంతంగా లాగేసుకున్నారు... మరో షాపు ఏర్పాటుకు స్థలం దొరకకుండా ఫిక్స్ చేశారు... అతి కష్టం మీద ఒకచోట మద్యం దుకాణం తెరిస్తే అధికారులతో కలిసి సీజ్ చేయించారు... చివరకు హైకోర్టు జోక్యంతో వ్యాపారం ప్రారంభిస్తున్నాం.. ఇదేనా ఆంధ్రలో మాకు ఉన్న మర్యాద... తెలంగాణలో ఆంధ్రా వ్యాపారులకు బ్రహ్మరథం పడుతున్నామే... మరి ఇక్కడ ఏంటి.. అంటూ తెలంగాణ వ్యాపారులు వాపోతున్నారు.

కర్నూలు, నవంబర్ 07, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీతో మద్యం షాపులు ఏర్పాటు చేశారు. షాపుల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానించారు. రూ.2లక్షల నాన్ రీఫండబుల్ డిపాజిట్‌తో దేశంలోని ఎక్కడివారైనా షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. సాధారణంగా ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటి నుండి ఆంధ్ర, తెలంగాణ భేదం లేకుండా ఇక్కడి వ్యాపారులు అక్కడ.. అక్కడి వ్యాపారులు ఇక్కడ మద్యం షాపులకు దరఖాస్తు చేసుకుంటారు. అదేవిధంగా ఈ దఫా కూడా కర్నూలు జిల్లాలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దులోని కర్నూలు జిల్లాలో ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు తెలంగాణ వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో వారికి నాలుగు దుకాణాలు లక్కి డిప్ లో కేటాయించబడ్డాయి. కర్నూలు నగరంలోని 4వ నెంబర్ షాపు, కర్నూలు రూరల్ పరిధిలో అంటే తెలంగాణ సరిహద్దును అనుకొని ఉన్న నుంకేసుల, పంచలింగాల గ్రామాలలో రెండు షాపులు, తెలంగాణ మరో సరిహద్దు ప్రాంతమైన మంత్రాలయంలో ఒక షాపు వచ్చింది. సాధారణంగా మద్యం షాపులు ఎవరికి వచ్చినా స్థానిక నాయకులు రింగ్ చేయడం.. లేదా వాటాలు తీసుకోవడం చేస్తుంటారు. అదే విధంగా స్థానికులతో వాటాలు పంచుకున్నారు. అయితే తెలంగాణ వ్యాపారులను మాత్రం బెదిరించారని తెలుస్తోంది. లక్కీ డిప్‌లో మీకు వచ్చిన షాపులను మాకు ఇచ్చేసి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇచ్చారని వ్యాపారులు చెబుతున్నారు.

కర్నూలు జిల్లాకు చెందిన కొందరు నాయకులు టార్గెట్ చేసి మద్యం వ్యాపారం చేయకుండా ఆపేందుకు కుట్ర చేస్తున్నారని ఓ మద్యం షాపు యజమాని కృష్ణారెడ్డి బహిరంగంగా చెబుతున్నాడు. అతను చెప్పిన వివరాల మేరకు పరిస్థితి ఇలా ఉంది. కర్నూలు నగరంలోని 4వ నెంబర్ షాపు తెలంగాణ వ్యాపారికి వచ్చింది. ఆ షాపు తమకు ఇచ్చేయాలని ఓ నాయకుడు అల్టిమేట్ జారీ చేశాడు. కాదు కుదరదు అంటూ తప్పనిసరి పరిస్థితిలో స్థానిక నాయకులకు వాటాలిచ్చి షాపు తెరుచుకున్నట్లు సమాచారం. మంత్రాలయంలో తెలంగాణ వ్యాపారులకి ఒక షాపు వచ్చింది. అక్కడ అదే పరిస్థితి వాళ్లు రాజకీయ నాయకులను రంగంలోకి దించి చర్చలు జరిపి చివరకు వాటాలు ఇచ్చి వ్యాపారం తెరుచుకున్నారు. ఇది ఒక మోస్తారు వివాదం కాగా తదుపరి వివాదం మరింత ఆసక్తికరంగా ఉంది. కర్నూలు రూరల్ మండల పరిధిలో తెలంగాణ సరిహద్దులకు అనుకొని ఉన్న రెండు దుకాణాల ఏర్పాటు పరిస్థితి మరింత తీవ్రంగా నడిచింది.

• వివరాలు 2లో

బొమ్మన రమాకాంత్‌రెడ్డికి.. అండగా ఉంటాం

– డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

వెల్దుర్తి,నవంబర్7,ప్రభాతవార్త

జిల్లా తెదేపా నాయకులు కీర్తిశేషులు బొమ్మన శివశంకర్‌రెడ్డి తనయుడు మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డికి కోట్ల కుటుంబం అన్ని విధాలా అండగా ఉంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. స్థానిక బొమ్మనశివశంకర్‌రెడ్డి (తెదేపా) కార్యాలయానికి గురువారం డోన్ ఎమ్మెల్యే, తనయుడు కోట్ల రాఘవేంద్రరెడ్డితో కలిసి చేరుకున్నారు. అన్నివర్గాల వారిని అప్యాయంగా పలకరిస్తూ అందరి మన్ననలు పొందిన బొమ్మన శివశంకర్‌రెడ్డి అకాల మరణం పార్టీకి తమ కుటుంబానికి తీరని లోటన్నారు. ధైర్యంగా ఉండాలని రమాకాంత్‌రెడ్డికి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, రామళ్లకోట రామక్రిష్ణఆచారి, కలుగోట్ల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న.. మాజీ ఎంఎల్ఏ

మంత్రాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై పత్తికొండ మాజీ ఎంఎల్ఏ కంగాటి శ్రీదేవి గురువారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతు లిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం అధికారులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

ముఖ్యమంత్రి పర్యాటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్07,ప్రభాతవార్త

ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదిన శ్రీశైలం రానున్న నేపథ్యంలో శ్రీశైలంలో ఆయన పర్యటించే ప్రాంతాల్లో నంద్యాల జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అయా ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుంది. ఈ పరిశీనలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరన్, ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్, శ్రీశైలదేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖరిరెడ్డి, శ్రీశైలదేవస్థానం ఈఈ నరసింహారెడ్డి, శ్రీశైలం ఓకటవపట్టణ సిఐ జి.ప్రసాదరావు, ఏఎస్ఎల్ బృందం అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు. ముందుగా శ్రీశైలంలో రోఫ్‌వే వద్దకు చేరుకోని రోఫ్‌వే గుండా దిగువ పాతళగంగకు చేరుకోన్నారు. అక్కడి నుండి పాతళగంగలో బోటు ద్వారా వెళ్లి పరిశీలించారు. రోఫ్ వే ఎంట్రీ పాయింట్, పాతళగంగ బోటింగ్ పాయింట్ వద్ద కలియ తిరిగారు. ఈక్రమంలోనే అక్కడ పర్యటకశాఖ అధికారులతో వివరాలు అడిగితెలుసుకున్నారు. తదుపరి శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ఏర్పాట్లకు సంబందించిన పనులు వేగవంతం చేయాలని జేసి అయా శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా భద్రత పరమైన అంశాల్లో కూడా పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ యొక్క పర్యటనలో జిల్లా యంత్రాంగం, దేవస్థానం అధికార యంత్రాంగం, పర్యాటకశాఖ యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పర్ యటనను విజయవంతం చేయాలని అన్నారు.

బేతంచెర్లకు మహర్దదశను చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

నంద్యాల, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిది

బేతంచెర్ల కార్మికులకు మహర్దదశను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చూపించారని యంపిబైరెడ్డి శబరి యంయల్ఎ కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిలు కలెక్టరు రాజకుమారిలు అన్నారు. గురువారము అంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రాన్సు మిషన్ కార్పరేషన్ అఫ్ అంధ్రప్రదేశ్ లిమిటెడ్ డోన్ నియోజక వర్గనియోజక వర్గం బేతంచెర్ల మహర్దదశ చూపించింది. ఇందులో బాగంగా యస్‌రంగాపురము గ్రామంలో 98.32కోట్ల రూపాయలతో విద్యుత్ ఉపకేంద్రమును ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గుంటూరు జిల్లా తల్లాయపాలెంనుండి వర్సువల విదానము ద్వారా ప్రారంబించి ఇక్కడి కారి ్మకులకు మహర్దధశ కల్పించారు. ఈకార్యక్రమానికి డోన్ శాసన సభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, యంపి బైరెడ్డి శబరిలు, కలెక్టరు రాజకుమారిలు హాజరై వర్సువల విదానము తిలకించారు. అనంతరము వారు మాట్లాడుతూ నాడు 2018-19 సంవత్సరములో చంద్రాబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగనే ఇక్కడ ఈ విద్యుత్ ఉపకేంద్రమునకు శంకుస్థాపన చేశారు అయితే 5సంవత్సరాల పాటు వైసిపి ప్రభుత్వం దీనిని గాలి ఇ వదలి వేసిందని చెప్పారు. తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే దీనిన కదలించి నేడు ఇక్కడి కార్మికులకు యాజామాన్యమునకు అంకితము చేశారన్నారు.

గ్రామ సభల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

: డిసెంబర్ 31 నాటికి విద్యార్థుల అపార్ ఐడి నమోదు పూర్తి కావాలి

: వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష

కర్నూలు, నవంబర్ 07, ప్రభాతవార్త :

రీ సర్వే కి సంబంధించి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, ఉపాధి హామీ, పిజిఆర్ఎస్, రీ సర్వే, అపార్ ఐడి కార్డులు తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి 22 గ్రామ సభలు మాత్రమే పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో గ్రామ సభల ద్వారా ఎక్కువ అర్జీలు వచ్చాయన్నారు. వచ్చిన దరఖాస్తులను కేటగిరి వారీగా విభజించుకుని ఫీల్డ్ కు వెళ్లి పరిష్కరించాలన్నారు. సర్వే ప్రక్రియను వీడియో రికార్డ్‌తో పాటు ఫోటోలు కూడా తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ ఆర్‌డివోలు ఈ అంశంపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే డివిజన్‌స్థాయిలో రెవెన్యూ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తామని, రికార్డులతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 31 వ తేది నాటికి విద్యార్థులకు అపార్ ఐడి కార్డులు 100 శాతం నమోదు పూర్తి కావాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికి 52.88 శాతం పూర్తి అయిందని, అపార్ ఐడి కార్డులు ఎక్కువ జనరేట్ చేయాల్సిన మండలాల్లో స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి 100 శాతం పురోగతి సాధించాలన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. వలసలను సాకుగా చూపి పని చేయడం లేదని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వలసలు వెళుతున్న గ్రామాలకు వెళ్తున్నారా కూలీలతో మాట్లాడుతున్నారా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.. ఈరోజు కూడా వలసల గురించి వార్తలు వచ్చాయన్నారు. పనులు పెట్టినా, ఇతర ప్రాంతాల్లో ఎక్కువ కూలి వస్తోందని వలసలు వెళ్ళారా? పనులు పెట్టకపోవడం వల్ల వలసలు వెళ్ళారా? నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఎంపీడీవో లు, స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు.. ఒకవేళ ప్రజలకు పనులు కల్పించకపోవడం వల్ల వలసలకు వెళ్లారంటే మాత్రం ఎపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కనీసం రోజుకి 100 మందికి కూడా పని దినాలు కల్పించలేదని, సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఇసుక సమస్య ఉన్నట్లయితే జాయింట్ కలెక్టర్‌తో కో ఆర్డినేట్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత వారంలో కేవలం 90 ఇళ్లను మాత్రమే పూర్తి చేశారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదోని, ఎమ్మిగనూరు అర్బన్‌లలో ఎక్కువ ఇళ్లు నిర్మించాల్సి ఉందని, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. తుగ్గలి, హోళగుంద తప్ప ఏ మండలంలోనూ పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టంకి సంబంధించి దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. ఏ దరఖాస్తు ఏ సబ్జెక్టు కింద బుక్ చేయాలి, ఏ సబ్ సబ్జెక్టు కింద బుక్ చేయాలనే దాని మీద ట్రైనింగ్ ఇవ్వాలన్నారు.. అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా ఆడిటింగ్ జరుగుతోందని, సీఎం ఓ నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు.. వచ్చిన పిజిఆర్ఎస్ వెబ్సైట్ను రోజుకు మూడుసార్లు ఓపెన్ చేసి చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. అర్జీలను రీఓపెన్ కాకుండా నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. పరిష్కారం లేని పత్రాలను అప్లోడ్ చేస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్లో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జడ్పిసిఈఓ నాసర రెడ్డి, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు..

టిటిడి మెట్లోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి

మంత్రాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెట్లోత ్సవం మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమయ్యాయి. గురుసార్వభౌమ దాససాహిత్య ప్రాజెక్ట్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రత్యేక పూజలుచేసి ప్రారంభం చేశారు. ఈ ఉత ్సవంలో టిటిడి ఈఓ శ్యామలారావుతో దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు, భజన మండలిసభ్యులు, పండితులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. భక్తులు భజన, శ్లోకాలు చేసి అలరించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలతో ఆశీర్వచనాలు పొందారు.

న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను కలిసి మల్లెల రాజశేఖరు

నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి

రాష్ట్ర న్యాయ,మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను టిటిడి బోర్డు పాలక మండలి సభ్యులు మల్లెలరాజశేఖరు, పత్తికొండ వాసన సభ్యులు కేఈ శ్యాంబాబులు మర్యాద పూర్వకముగా కలిశారునంద్యాల పట్టణంలోని తెలుగు దేశం పార్టి కార్యాలయంలో పతికొండ యంయల్ఎ శ్యాంబాబుతో కలిసి టిటిడి పాలకమండల సభ్యులు మంత్రిని కలిశారు. ఈ సమావేషంలో పలు అబివృద్ధి పనులపై వారు చర్చించారు. నియోజక వర్గఅబివృద్ధి మరియు మైనార్టి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలపై చర్చించడము జరిగింది.

సమస్యలకు సత్వరమే పరిస్కారం చూపిస్తాం-మంత్రి బిసి

నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి

రాష్ట్రం నలుమూలల నుండి వచ ్చిన ప్రజల సమస్యలకు సత్వరమే పరిస్కారము చూపిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అదేశాల మేరకు మంగలగిరిలో కేంద్ర తెలుగు దేశం పార్టి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిసా ్కర వేదిక నిర్వహించారు. ఇందులో రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి పాల్గొని సమస్యమలను సవాదానము వింటు వాటికి అక్కడిక్కడే పరిస్కార మార్గాలకు చూపించారు. అదికాక సమస్యలను పరిస్కరించేందుకు అయా శాఖల ప్రిన్సుపుల్ సెక్రటరీలను పిలిపించి సమస్యలకు మార్గం చూపించారు. జ అలాగే రాయలసీమ నుండి వచ్చిన సమస్యలకు ఇక్కడి అదికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అన్నింటిని



పరిస్కరించారు. అలాగే కొన్ని పెండింగులో ఉండగా వాటిని అ యా జిల్లా కలెక్టర్లకు ఎంద్రాస్ చేస్తు పంపించారు. ఈ ప్రజా వేదికకు రాష్ట్రం నలుమూల నుండి పెద్ద ఎత్తున అర్జిలు రావడము జరిగింది. ఈకార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ ఎండిఫరీప్, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అద్యక్షులు మర్రెడి శ్రీనివాస్‌రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యాపారులకు.. ఆంధ్రాలో అడ్డంకులు..!

(మొదటి పేజీ తరువాయి) : అందులో సుంకేసుల గ్రామంలో ఏర్పాటు చేసిన షాపు సైతం తెలంగాణ వ్యాపారికే దక్కింది. గత నెల 14వ తేదీన లక్కీ డిప్ నిర్వహించి షాపులు కేటాయించారు. 16వ తేదీన షాపులు ఏర్పాటు చేయవలసి ఉంది. అయితే సుంకేసుల గ్రామంలో ఏర్పాటు చేసిన షాప్ విషయంలో రాజకీయ నాయకులు ఇబ్బందులు పెట్టారని మద్యం వ్యాపారి కృష్ణారెడ్డి చెబుతున్నారు. రెండు వారాల పాటు వివిధ రకాలుగా ఇబ్బందులు పెట్టి చివరకు ఆ షాపును బలవంతంగా లాగేసుకున్నారని మద్యం వ్యాపారి చెబుతున్నారు.

పంచలింగాల కేంద్రంగా ఏర్పాటు చేసిన షాపు వివాదం ఇంకా నడుస్తోంది. తెలంగాణకు చెందిన కృష్ణారెడ్డి అనే వ్యాపారికి లక్కీ డిప్‌లో ఆ షాప్ వచ్చింది. అతడిని కొందరు నాయకులు ఇబ్బందులు పెట్టారని చెబుతున్నాడు. చివరకు వాటా ఇస్తామన్న ఒప్పుకోలేదని.. షాపు పూర్తిగా వారికే అప్పగించాలని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆ విషయంలో కృష్ణారెడ్డి అధికార తెలుగుదేశం పార్టీ పెద్దలను సైతం కలిశారు. వారు వ్యాపారస్తులకు ఆటంకాలు కలిగించరాదని కర్నూలు నాయకులకు హిత బోధ చేశారు. అప్పుడు కేవలం రెండు రోజులు ఊరుకున్న నాయకులు తిరిగి తన పంథా తమదే అంటూ షాపు ఇచ్చేయాలంటూ ఇబ్బందులు చేశారు. బాధితుడు ఆంధ్రప్రదేశ్ డీజీపీని కలిసి ఫిర్యాదు చేశాడు. ఆయన తన పరిధిలో సూచనలు చేశారు. అయినా నాయకులు శాంతించలేదు. చివరకు ఎలాగో ఒక గది అద్దెకు తీసుకొని అందులో 4 రోజుల క్రితం షాపు ప్రారంభించాడు. షాపు ప్రారంభించిన నాలుగో రోజు ఎక్సైజ్ అధికారులు వెళ్లి సీజ్ చేశారు. అదేమంటే సదరు షాపు పెట్టిన గది దేవాదాయ శాఖ పరిధిలో ఉందన్నారు. సరే అలా ఉంటే ముందస్తు నోటీసులు ఇస్తే తాము సరి చేసుకుంటాం కదా అంటే.. నోటీసులు ఎందుకు ఇవ్వాలంటూ దుబాయించారు. అప్పటికి అధికారులకు సదరు గది దేవాదాయ భూములలో లేదని వివరించేందుకు తగిన పత్రాలను చూపించినప్పటికీ అవన్నీ కుదరవంటూ దబాయించారు. షాపు నీకు సీజ్ నుంచి క్లియర్ చేయాలంటే అవసరమైన పెద్ద మనుషులతో రాజీ కావాలంటే మర్మగర్భంగా సూచించారని చెబుతున్నాడు. చివరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు వెళ్లి తన పరిస్థితిని విన్నవించుకోవడంతోపాటు, తాను షాప్ పెట్టిన గది దేవాదాయ శాఖ పరిధిలో లేదని వివరించాడు. ఆ విషయంపై హైకోర్టు అతని పట్ల సానుకూలంగా స్పందించింది. దీంతో సదరు వ్యాపారి శుక్రవారం నుంచి షాపు తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. మరి తదుపరి ఘట్టంలో నాయకులు ఎలాంటి ఎత్తులు వేస్తారోననే ఆసక్తి నెలకొంది.

కర్నూల్లో ఇబ్బందులు పడుతున్న తెలంగాణ వ్యాపారులకు తెలంగాణ ప్రాంతంలోని కొందరు నాయకుల అండదండలు ఉన్నప్పటికీ ఆ అండ దండలు కర్నూలు జిల్లాలో ఏం మాత్రం పనిచేయలేదు. అంటే సదరు నాయకులను ఇక్కడ ఎవరూ కేర్ చేయలేదు. ఎవరయితే మాకేంటి మా ప్రాంతానికి మేమే రాజులం.. మహారాజులం అంటూ మొండికేశారు. దీంతో వ్యాపార రంగంలో ఆంధ్ర తెలంగాణ అనే భేదాలు ప్రారంభమయ్యాయి. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మధ్యలో వ్యాపార పరంగా అంతరాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ వివాదం మరింత పెరిగి ప్రాంతీయ విభేదాలు రాకముందే ప్రభుత్వం పరిస్థితిని చక్క పెట్టాల్సిన అవసరం ఉంది.

వివరణ.... కర్నూలు మండల పరిధిలోని మద్యం షాపుల ఏర్పాటులో ఇబ్బందుల గురించి కర్నూలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా.. సుంకెసుల గ్రామంలో ఏర్పాటు చేసిన షాపు రెండు వారాలు ఆలస్యంగా ప్రారంభమైందన్నారు. అందులో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అన్న విషయం తనకు తెలియదన్నారు. పంచలింగాల గ్రామంలో సీజ్ చేసిన మద్యం షాపు విషయంపై ఆయన మాట్లాడుతూ.. ఆ షాపు దేవాదాయ భూములలో ఉందని ఫిర్యాదు వచ్చిందన్నారు. అందుకే సీజ్ చేశామన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వలేదు కానీ.. మాటలతో చెప్పామన్నారు. ఇందులో రాజకీయ జోక్యం ఉందా అన్న ప్రశ్నకు అలాంటవి తమ పరిధిలోకి రావని కేవలం నిబంధనల మెరికే తాము పని చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వివరించారు.

చిట్యాలలో అభయాంజనేయ విగ్రహప్రతిష్ట

క్రిష్ణగిరి, నవంబర్7, ప్రభాతవార్త

మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో అభయాంజనేయ స్వామి ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. ఈ రోజు ప్రతిష్ట మూర్తికి యంత్రములకు అభిషేకం, నీల ప్రతిష్ట సంస్కారములు, గాయిత్రి హోమం అభయాం జనేయ స్వామి వారికి మాల మంత్ర హోమం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. శుక్రవారం రోజున ఉదయం 10.26నిమిషములకు విగ్రహా ప్రతిష్ట జరుగు నని గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంనకు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలిసినదిగా కోరారు.

అధికారుల నిర్లక్ష్యంతో నిధుల దుర్వినియోగం

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త : గూడూరు నగర పంచాయతీలో అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను నగర పంచాయతీ అదికారుల నిర్లక్ష్యంతో దుర్వినియోగం చేశారని నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాలక వర్గం సభ్యులు నిధుల దుర్వినియోగంపై చర్చించుకున్నారు. నగర పంచాయతీకి విడుదలైన ఏడు కోట్ల రూపాయలతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఇక్కడ పనిచేసే ఎ.ఇ నరసింహులు వైఖరి వల్ల నిధులను ఖర్చు చేయడం లేదన్నారు. అభివృద్ధి పనులకు విడుదలైన నిధులకు ఎ.ఇ వైఖరి మూలంగా వర్కుఆర్డర్లు ఇవ్వలేదన్నారు. వీటి గురించి అనేక సార్లు ఎ.ఇని సంప్రదించినా పనులకు అనుమతి ఇవ్వలేదని నగర పంచాయతీ వైస్ చైర్మన్ అస్లాం అన్నారు. అందుకే అభివృద్ధి పనులకు ఆటంకం కల్గిస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పాలకవర్గం సభ్యులంతా డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారుల స్పందించి నిల్చిన పోయిన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్, సురేష్, బుడంగిలియశోద, బజారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ వెంకట నరసింహులు

ఆలూరు రూరల్, నవంబర్7, ప్రభాతవార్త:

సైబర్ మోసాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆలూరు ఎస్ఐ వెంకట నరసింహులు సూచించారు. గురువారం పట్టణంలోని రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఐ వెంకటనరసింహులు, సీనియర్ న్యాయవాది వాయుజిత్తమరావు విదా ర్యార్థులకు సైబర్ మోసాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా ్యగింగ్, రోడ్డు ప్రమాదాలు, మహిళల పై వేధింపులు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే అపరిచుతుల నుండి వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వివిధ లింకులు పంపి వాటిని క్లిక్ చేయించి తద్వారా ఫోన్లను హ్యాక్‌చేసి ఫోన్‌లోని సమాచారం ఆధారంగా బ్యాంకు ఖాతాలోని సొమ్మును కాజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి మాలధరణలు స్వీకరించిన భక్తులు

కోడుమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త : కోడుమూరు పట్టణంలో గురువారం అమ్మవారి భక్తులు శ్రీ దుర్గామాత మాలధరణలు చేశారు. గత నాల్గేళ్ల నుంచి ఇక్కడ నుంచి అమ్మవారి మాలాధరణలు చేస్తున్న భక్తులు ఈ ఏడాది కూడా విరివిగా మాలధరణలను ధరించారు. వీరంతా 41 రోజుల పాటు అమ్మవారి ధీక్షలను నిర్వహిస్తూ ప్రతి రోజు ఉదయం, రాత్రి సమయాలల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ భక్తి పాటలను ఆలకిస్తున్నారు. ఈ ధీక్షా కాలం ముగిసిన తరువాత వారంతా విజయవాడ లో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ సన్నిధికి చేరుకొని అక్కడ అమ్మవారి దర్శనం చేసిన అనంతరం ధీక్షలను విరమిస్తామని అమ్మవారి భక్తులు బడెసాగౌడ్ తెలిపారు. ఈ ఏడాది అమ్మవారి మాలధరణ లో కోడుమూరుకు చెందిన బ్రీటీష్ రాముడులతో పాటు మరి కొ ందరు ఉన్నారు.

రబీపంటలకు భీమా పథకాన్ని నమోదు చేసుకోండి

–పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్

వెల్దుర్తి, నవంబర్7, ప్రభాతవార్త : రబీపంటలకు భీమా పథకాన్ని నమోదు చేసుకోవాలని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక రైతుసేవాకేంద్రంలో గురువారం మండల వ్యవసాయాధికారి(ఏఓ)అక్బర్‌బాష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రబీలో సాగుచేసిన పంటలకు రైతులు భీమా పథకానికీ నమోదు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని గ్రామాల్లో రబిలో సాగుచేసిన పప్పుశనగ, జొన్న, వరి, వేరుశనగా, ఉల్లిపంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద పంటల భీమా వర్తిస్తుందన్నారు. టమోట పంటకు వాతావరణ భీమా వర్తిస్తుందన్నారు. వరిపంటకు నమోదు చేసుకొనుటకు డిసెంబర్ 31వతేది గడువు, మిగిలిన పంటలకు డిసెంబర్15వ తేదిలోపు గడువు ముగుస్తుందన్నారు. మండలంలోని రైతులు ఆయా గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి భీమా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష, ఏఇఓలు విలసిత, అజయ్, సంధ్యారాణి, రైతుసేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా లీగల్ సెల్

కోడుమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త : తెలుగుదేశం ప్రభుత్వం వైసీపీ సోషల్ మిడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే వారికి అండగా వైసీపీ లీగల్ సెల్ అండగా ఉంటుందని వైసీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి ఎం.ప్రభాకర్ అన్నారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసినా అక్రమ కేసుల పెట్టినా అలాంటి వాటి గురించి వెంటనే కేంద్ర కార్యాలయంకు సమాచారం అందించాలని సూచించారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలను ఆదుకునేందుకు నేతలంతా అండగా ఉండాలని ఇచ్చిన ఆదేశాల మేరకు తాము అక్రమ కేసులను పెట్టే వారి నుంచి రక్షణ కల్పిస్తామన్నారు. కార్యకర్తలను ఆదుకునేందుకు లీగల్ సెల్ విభాగం హైకోర్టు సినియర్ న్యాయవాది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్సు పథకాలు అమలు పర్చడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అంతే గాక ఐదునెలల్లో రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, సామన్యులపై దౌర్జాన్యాలు, ఆరాచకాలు పెరిగిపోయ్యాయని ఆరోపించారు. ఇలాంటి వాటి దాడులకు పాల్పడే వారిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కూటమి పార్టీలు చేసే అకృత్యాలపై సోషల్ మిడియాలల్లో పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. అక్రమ కేసులు పెట్టి వారిని వేదిస్తే హైకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.

వాల్టా చట్టంతో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటాం

– తాసీల్దార్ వెంకటేష్ నాయక్

కోడుమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త : కోడుమూరు మండల నదీ తీర ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వాటికి వాల్టా చట్టంతో అరికట్టి చర్యలు తీసుకుంటామని కోడుమూరు తాసీల్దార్ వెంకటేష్ నాయక్ తెలిపారు. వాల్టా చట్టంతో అక్రమ ఇసుక వ్యాపారులకు అడ్డుకుట్ట వేస్తామని, అనుమతి లేనిదే ఇసుక రవాణా చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. హంద్రీ నదీ తీర ప్రాంతాల దగ్గర ప్రజలకు తాగు నీటి సరఫరా చేసే మంచి నీటి పథకాల దగ్గర ఇసుకను తోడితే ఇసుక రవాణా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ అధికారుల సూచనల మేరకు ఇళ్లు నిర్మించుకునే వారికి అవసరమయ్యే మేరకు ఇసుకను వినియోగించుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఇస్టాను సారంగా ఇసుకను అక్రమంగా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

తమకు వేతనాలు అందజేయండి

క్రిష్ణగిరి, నవంబర్7, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యలయం ఎదుట 104 ఉద్యోగులు దర్నా నిర్వహిం చారు. తమకు గత 3నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వారు ఆందోళన బాట పట్టారు. తమ కుటుంబాలు గడవమే కష్టంగా మారిందన్నారు. అరవిందో యజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.ప్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తమ సమస్యల పై స్పందించి తమ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ ప్రభు త్వంనకు తెలిపాలని తహసీల్దార్ చంద్రశేఖర్, యం.పి.డి.ఓ మెహాన్‌కుమార్ కు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డిపాల్ స్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆత్మకూరు, నవంబర్07, ప్రభాతవార్త: స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 విభాగంలో బాక్సింగ్ పోటీలకు డిపాల్ పాఠశాల విద్యార్థులు యుగంధర్, మోహన్‌కృష్ణ సాయి ఎంపికైన్నట్లు వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వినిత్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యుగంధర్, మోహన్ కృష్ణా సాయి, వ్యాయమ ఉపాధ్యాయులు, బాక్సింగ్ కోచ్ ఉపేంద్రను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 విభాగంలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షించదగ విషయమన్నారు. ఈనెల 21 నుంచి 24వతేది వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సాహించారు.

బార్యను హత్య చేసిన.. భర్తకు జీవిత ఖైదీ శిక్ష

కోవెలకుంట్ల, నవంబరు 7, ప్రభాతవార్త

అనుమానము పునుబూతముగా మారి కుట్టుకున్న వాడే కాలయముడుగా మారి అతికరాతముగా హత్య చేసిన భర్తకు అళ్లగడ్డ కోర్టు జీవితా శైదీ శిక్ష విదించింది. పూర్తి వివరాలోకి వెళ్లి దొర్నిపాడు మండలం డబ్బుగోవిందిన్నె గ్రామానికి చెందిని పుల్లయ్య అతని బార్యము అనుమానముతో 8-4-2022సంవత్సరము అతికిరాతముగా గొడ్డలితో నరికిహత్య చేశారు దీనితో నాడు దొర్నిపాడు పోలీసు స్టేషన్‌లో పరదేశి బలదాసు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముద్దాయి పుల్లయ్య అళ్లగడ్డ 4వ అదనపు కోర్టు జర్జి అర్‌వివియస్ మురళీకృష్ణ గురువారము సంచలన తీర్పు ఇచ్చారు బార్యలపైఅనుమానము పెంచుకునేభర్తలకు కనువిప్పు కలుగడానిక అయన ఈ తీర్పును ప్రకటించారు ముద్దాయి పుల్లయ్యకు రూ 1000 జరిమానాతో పాటు జీవిత ఖైదీ శిక్షణను విదించారు.

పొగాకు ఉత్పత్తుల వాడకం మానుకోవాలి

: క్యాన్సర్ భారిన పడకుండా పరీక్షలు చేయించుకోవాలి

ఆత్మకూరు, నవంబర్07, ప్రభాతవార్త: బీడి, సిగరెట్లు, గుట్కాలు, ఖైనీలు వంటి పొగాకు సంబంద పదార్థాలు వాడటం వలన నోటీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, పొగాకు ఉత్పత్తుల వాడకం మానుకోవాలని బైర్లూటి ఆరోగ ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్ తెలిపారు. గురువారం బాపణంతాపురం గ్రామంలో 104 వైద్యసేవల కార్యక్రమంలో భాగంగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహిచడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు సంబంద పదార్థాలు వాడడం వలన నోటీ క్యాన్సర్, ఊపరితిత్తుల క్యాన్సర్, ఆడవారిలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వాడకం మానుకోవాలన్నారు. తరుచు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ భారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ సోకిన వారు బరువు తగ్గడం, జ్వరం, దీర్ఘ కాలికంగా మానని నోటీ పుండ్లు వంటి ప్రాధామిక లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఫాతిమా, ఆరోగ్య కార్యకర్తలు బాస్కర , విశ్వనాద్, బీమేశ్వరి, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

నంద్యాల టెక్కె, నవంబర్ 7, ప్రభాతవార్త:

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత ్సవాన్ని పురష్కరించుకొని నంద్యాల భారతీయ వైద్యసంఘం (ఐఎంఏ), ఉదయానంద కార్సినోస్ క్యాన్సర్ ఆసుపత్రి ఆద్వర్యంలో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డి గ్రీ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి గోడపత్రికలను విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శశికళా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డా.మధుసూధన్‌రావు, ఉదయానంద కార్సినోస్ క్యాన్సర్ వైద్య నిపుణులు డా.ప్రణీత్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో ఆరోగ్య అంశాలపై ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక బాధ్యతల భాగంగా గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు వైద్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డా.మధుసూధన్‌రావు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా విద్యార్థులకు క్యాన్సర్‌పై ప్రాధమిక అవగాహన కల్పించారు. క్యాన్సర్ నిపుణులు డా.ప్రణీత్ క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రాధమిక దశలో గుర్తించే విధానాలు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార ్యక్రమంలో సీనియర్ వైద్యులు డా.రాశేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజా రాణి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రామలింగారెడ్డి, అధ్యాపకులు వెంకటలక్ష్మమ్మ, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల మాటలు భే ఖాతరు.. సాయంత్రమే సిటిలోకి ఉల్లిగడ్డల వాహనాలు

కర్నూలు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు ఉల్లిగడ్డల రైతులు రాత్రి 12 తరువాత రావాల్సిన వాహనాలు సాయంత్రం 6 గంటలకు సిటిలోకి రావడంతో ట్రాఫిక్‌కు పూర్తి అంతరాయం ఏర్పడుతుంది. గత వారంలో మార్కెట్ కమిటీ అధికారులతో కమిషన్ ఏజెంట్లతో, రైతుల సమావేశంలో పాణ్యం ఎమ్మెలే ్య గౌరుచరితారెడ్డి మార్కెట్‌యార్డును సందర్శించారు. అటు మార్కెట్ అధికారులకు, ఇటు కమిషన్ ఏజెంట్లకు పోలీసులకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉల్లిగడ్డల రైతులు రాత్రి 12 తరువాత సిటిలోకి వచ్చేవిధంగా సిటి బయట అపివేయాల్సిందిగా ఆమె తెలిపారు. ఆ విషయాని ్న పూర్తిగా విస్మరించి వాహనాలు సాయంత్రం లోపే సిటిలోకి ఎంట్రీ అవడంతో సాయంత్రం అఫీసుల నుండి స్కూల్స్ నుండి ఇంటికి వెళ్తున్న వాహనదారులకు సుమారు గంట పాటు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధానంగా కమిషన్ ఏజెంట్లు ఉల్లిగడ్డలు తీసుకువచ్చే రైతులకు రాత్రి 12 తరువాత రావాల్సిందిగా చెప్పడం లేదు. సాయంత్రం సమయాన ఉల్లిగడ్డల వాహనాలు రమ్మని చెప్పడంతోనే ఈ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. అంతేకాకుండా గత రెండు మూడు రోజులుగా ఉల్లిగడ్డల ధర పైపైకి ఎగబాకకుతుండడంతో రైతులు తమ పంట ఉత్పత్తులను తీసుకొని మార్కెట్‌కు యార్డుకు త్వరగా రావాలనే అత్రుతతో సిటిలోకి రావడంతో ఈఅవస్థలు ఎదురవుతున్నాయి. ఈవిషయాన్ని కమిషన్ ఏజెంట్లు వారి వారి షాపులకు పిలిపించుకునే రైతులకు తెలియజేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

కొత్తపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలకు దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గంగాధర్‌రెడ్డి అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ తెలిపారు. సెప్టెంబర్ 23న నంద్యాల పురపాలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి అండర్-17 బాల్ బ్యాట్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ని ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామ ఇంద్రుడు, కృష్ణయ్య, రాఘవేం ద్ర, విజయకుమార్, రామయ్య, వసుంధర, భారతి, శ్రీసుధ, నూర్‌జహాన్ అభినందించారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

– ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గడివేముల, నవంబర్07, ప్రభాతవార్త;

అనారోగ్యానికి గురైన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు వారి ఆరోగ్య భద్రతకు అండగా ఉంటాయని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. గురువారం గడివేములకు చెందిన చాకలి పెద్దన్నకు రూ.80 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్‌ను అందజేశారు. ప్రభుత్వం అనారోగ్యానికి గురైన వారికి సాయం అందించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, ఎమ్మార్వో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నివారణ : డా.వినోద్

అవుకు, నంబర్ 7, ప్రభాతవార్త: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ వా ్యధిని నివారించవచ్చని ఉప్పలపాడు వైద్యాధికారి డా.వినోద్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో చాపకింద నీరులా క్యాన్సర్ వ్యాధి వ్యాపిస్తుందని ఈవ్యాధి నుండి బయటపడాలంటే ముందస్తు పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. జాతీయ క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవుకు పట్టణం నందు ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్య సిబ్బంది మరియు ఐటిఐ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈసందర ్భంగా డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ప్రతి సచివాలయం నందు క్యాన్సర్ వ్యాధిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈసర్వేలో ముఖ్యంగా 18 సంవత ్సరాలు దాటిన వారికి పరీక్షలు నిర్వహించబడతాయని అనుమానంగా ఉన్నటువంటి వారిని పెద్దాసుపత్రులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ నోటీ క్యాన్సర్‌లతో ఎక్కువ మంది బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వైద్యసిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డా.యమున, డా.నవీన్, స్థానిక వైద్యసిబ్బంది, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి చేస్తున్న ఉపాధ్యాయుడుని సస్పెండ్ చేయాలి

ఆదోని, నవంబరు 7, ప్రభాతవార్త : మద్యం సేవించి విద్యార్థులపై దాడి చేస్తున్న ఉపాధ్యాయుడుని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో మండల విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్‌కి వినతిపత్రం అంద

హద్దులు దాటుతున్న ఉచిత ఇసుకను అరికట్టాలని.. సిపిఐ రాస్తారోకో

- మాఫియాపై చర్యలు తీసుకోని అధికారులు
- అక్రమ రవాణపై పోస్టు కార్డు ఉద్యమాలకు సిద్ధం
- వార్తా ప్రభావం

కోడుమూరు,నవంబర్ 7, ప్రభాతవార్త ః హద్దులు దాటిస్తున్న ఉచిత ఇసుకను తక్షణమే అరికట్టాలని కోరుతూ గురువారం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర పెద్ద ఎత్తున రాస్తారోకోను నిర్వహించారు. దాదాపు అరగంట సేపు సాగిన ఈ రాస్తారోకో వల్ల ఎక్కడి వాహనాలు అక్కడే నిల్చి పోయ్యాయి. ఈ సందర్భంగా రాస్తారోకోనుద్దేశించి కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ ప్రజల జీవనాధారమైన కోడుమూరు హంద్రీ నదీ తీర ప్రాంతాల నుంచి అడ్డుఅదుప ులే ్లకుండా ఇసుక రవాణా చేయడంపై తీవ్ర స్థాయిలో అధికారుల వైఖరిని ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం ఇసుకను వ్యాపారం చేయరాదని,సరిహద్దుల దగ్గర చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు అదేశాలిచ్చినా సంబందిత అధికారులు ఎక్కడా కూడా చెక్ పోస్టులను ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో కోడుమూరు హంద్రీ నది నుంచి యథేశ్చగా హైదరాబాద్,బెంగుళూరు ప్రాంతాలకు తరలిస్తున ్నారని ఆరోపించారు. అందుకే ఇక్కడ సాగిస్తున్న అక్రమ ఇసుకను రవాణా చేసే మాఫియా గుట్టురట్టు చేసేందుకు పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించి వీటి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇళ్లు నిర్మించుకుంటున్న పేద వారి ఇళ్ల దగ్గర ఇసుక లేక పోయినా .. బడా వ్యాపారులు,పెత్తందార్ల ఇళ్ల దగ్గర, గ్రామ శివారుల దగ్గర భారీగా ఇసుకను డంపు చేస్తున్నారని ఆరోపించారు. ఇలా డంపులు చేసిన ఇసుకను మాఫియా రాత్రి వేళలల్లో కోడుమూరు నుంచి ఉచిత ఇసుకను సరిహద్దులు దాటిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే వేసవిలో ప్రజలకు దాహార్తి జటిలమయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. అందుకే నదీ తీర ప్రాంతాల వాసులు ఇసుకను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇసుక కాపాడుకోవడం మన బాద్యత అని ప్రతి ఒక్కరూ గుర్తించుకోక పోతే తాగు నీటి ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని గుర్తు చేశారు. ఉచిత ఇసుక రవాణాను అడ్డుకునేందుకు అవసరమైతే త్వరలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమీక్షలు చేసి పోరాటాలకు సంసిద్ధం చేయడంతో పాటు దశలవారిగా పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా ఆటలు సాగించకుండా ఎక్కడి కక్కడే కట్టడి చేసేందుకు భారత కమ్యూనిష్టు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,ఎం.రాముడు,మునుస్వామి,సుంకన్న,శివుడ ు,చిన్నబజారి,మద్ది,సాయి,రమేష్,గురు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ స్థానిక తాహశీల్దార్ వెంకటే శ్వరనాయక్,కోడుమూరు సి.ఐ తబ్రేజ్,సర్పంచ్ భాగ్యరత్నలకు సిపిఐ నాయకులు వినతి పత్రాలను అందజేశారు.

వృత్తి నైపుణ్యం ఎంతో అవసరం...

- నైపుణ్యాలను పెంచుకొని ఉపాధి పొందండి - ఎంపీడీఓ వరలక్ష్మి

హాలహర్వి, నవంబర్07, ప్రభాతవార్త; గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు వృత్తి నైపుణ్యం ఎంతో అవసరమని ఎంపీడీఓ వరలక్ష్మిఅన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వృత్తి నైపుణ్యంపై గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రవేశపెట్టిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు జీవనోపాధి కోసం వృత్తి నైపుణ్యం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావునా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు వృత్తి నైపుణ్యం కోసం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిరంజన్కుమార్, మంజునా్, రామాంజనేయులు, శ్రీనివాసులు, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆక్రమించుకున్న భూములు విడిపించాలి

- ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ

ఆలూరు,నవంబరు 7,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని హాలహర్వి మండలంలో ఎస్సి భూములు కొందరు భూస్వాములు ఆక్రమించుకున్నారని ఆ భూములు వారి చేతుల్లో నుంచి విడిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ అన్నారు. గురువారం పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ దళితుల పొలాలు ఆక్రమించుకున్నారని వాటిని విడిపించుకోలేక దళితులు అవస్థలు పడుతున్నారన్నారు. కావున దళితుల భూములను వెంటనే విడిపించాలని కోరారు. అనంతరం ఆర్డీఓ భరత్‌నాయక్‌ను శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు సుధాకర్ మాదిగ,హాలహర్వి మండల నాయకులు గంగాధర్ మాదిగ,మహేష్ మాదిగ,హరి మాదిగ,తాలుక అధ్యక్షులు మల్లీ మాదిగ తదితరులున్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

బనగానపల్లెరూరల్, నవంబర్7, ప్రభాతవార్త: బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్యాన్సర్ పై అవగాహన రా యలీని మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు, ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ క్యాన్సర్ అనే మహమ్మారిని గుర్తించుటకు ఈనెల 14వ తేది నుండి 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరికి క్యాన్సర్ స్క్రీనింగ్ అన్ని గ్రామీణ ప్రాంతాల్లో చేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడున్న జీవన శైలి మార్పులు, ఆహార అలవాట్ల వల్ల పురుషులు మహిళలు అనే లింగబేధం లేకుండా ప్రస్తుతం చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నరన్నారు. ఎప్పుడు, ఎందుకు, ఎలా వస్తుందో చెప్పలేమని అది శరీరంలోని ఏ భాగానికైనా రావచ్చని ముఖ్యంగా నోరు, ఛాతి, రొమ్ము, ఊపిరితిత్తులు, జీర్ణాశయం, కాలేయం వంటి శరీర భాగాల్లో అనేక రకాలుగా వస్తుందన్నారు. ఈ కా న్సర్ దాదాపుగా వంద రకాలు పైగా ఉంటాయన్నారు. కావునా ప్రతిఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఎవరికైనా నొప్పిలేని గడ్డలుకాని, నోటి లోపల చిన్నగా తెలుపు లేదా ఎరుపు బొబ్బలు రావడం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట, పుట్టుమచ్చలు, పులిపిర్లు పెరగడం, తేలికపాటి జ్వరం, శరీరంలో గడ్డలు ఏర్పడడం, రొమ్ములో, చనుమొనల్లో మరియు చర్మంలో మార్పులు రావడం, మింగడంలో ఇబ్బంది పడడం మరియు రక్తపు వాంతులు కావడం, ముక్కు నుండి నోటి నుండి రక్తం రావడం, రాత్రుల్లు ఎక్కువగా చెమటలు పట్టడం, అజీర్ణం లేదా గుండెలో మంట ఇలాంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ అయ్యమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాల చేతిలో ఉన్న అసైన్డ్ భూములను దళితులకు ఇప్పించండి

:- పత్తికొండ ఆర్డీఓను కోరిన ఎమ్మార్పీఎస్ గాదిలింగ మాదిగ

చిప్పగిరి,నవంబరు 7,ప్రభాతవార్త

పత్తికొండ డివిజన్‌లో ప్రభుత్వం దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములు అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయని వాటిని తిరిగి దళితులకు ఇప్పించండి అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ మాదిగ పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ దళితులు బ్రతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలకు చాలాచోట్ల వెళ్లారని అయితే ఇదే అదునుగా భావించిన పెత్తందారులు దళితుల అసైన్డ్ పొలాలను ఆక్రమించుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది దళితులు వారి వద్ద తిరిగి పొలాలను లాక్కునేందుకు చేతకాక చాలా చోట్ల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని దళితుల భూములను తిరిగి దళితులకు ఇప్పించాలని కోరారు. జస్టిస్ పుల్లయ్య కమిటీ సిఫారసు మేరకు దళితుల భూములు సీలింగ్ భూములు వేరే వారికి చెల్లవన్నారు. అనంతరం పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్‌ను శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ నాయకులు సుధాకర్ మాదిగ,మండల నాయకులు హరి మాదిగ,హాలహర్వి మండల నాయకులు మహేష్ మాదిగ,మల్లీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

15లక్షల సిసిరోడ్లకు భూమిపూజ

:- వైసిపి మండల కన్వినర్ డేగులపాడు జూటూరు మారయ్య

చిప్పగిరి,నవంబరు 7,ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గ్రామమైన డేగులపాడు గ్రామంలో 15లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు నిర్మాణాలకు గురువారం వైసిపి మండల కన్వినర్ డేగులపాడు జూటూరు మారయ్య భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ ఎంపిపి గ్రాంటు నిధులు రూ.15లక్షలతో గ్రామ ప్రధాన వీధి నుండి పోతప్ప కట్ట దేవాలయం వరకు సిసిరోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో మరిన్ని గ్రామాల్లో మరికొన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సిసిరోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. కా ్వలిటీ కంకర,క్వాలిటీ ఇసుక,క్వాలిటీ సిమెంట్ కచ్చితంగా నిర్మాణాలకు వాడాలని తేల్చిచెప్పారు. అలాగే మండలంలో ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మొదటగా సిసిరోడ్డు నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు జూటూరు లాల్‌స్వామి,మాజీ నీటి సంఘం నాయకులు జూటూరు లింగన్న,గ్రామస్తులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బిజినవేములలో ముమ్మురంగా పార్టీ సభ్యత్వ నమోదు

నందికొట్కూరు,నవంబర్ 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాంద్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు ముమ్మురంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం పార్టీ కార్యకర్తల సంక్షేమ కోసం తపిస్తాడని, అందులో భాగంగా సభ్యత్వాన్ని ప్రతి కార్యకర్త తీసుకోవాలని,భీమాతో పాటు అనేక సంక్షేమ పథకాలు వర్తిస్థాయన్నారు. దాదాపు 300 మంది సభ్యత్వాలు తీసుకున్నట్లుగా సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెంబర్ షిప్ కో-ఆర్డినేటర్ వెంకటేష్, స్తానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రాప్ ఇన్సూరెన్స్ కోసం రైతులు ప్రీమియం కట్టుకోవాలి

నందికొట్కూరు,నవంబర్ 7,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు రబీ 2024-25 సంవత్సరానికి గాను క్రాప్ ఇన్సూరెన్స్ కోసం రైతులు ప్రీమియం డబ్బులు కట్టుకోవాలని మండల వ్యవసాయశాఖ ఏఓ పి.షేక్ షావలి ఓ ప్రకటనలో తెలిపారు. పప్పు శనగ గ్రామం యూనిట్‌గా, మినుము,జొన్న,వరి, మండల యూనిట్‌గా, వేరుశెనగ, ఉల్లి, జిల్లా యూనిట్‌గా తీసుకోబడుతుందని కావున రైతులు వెంటనే అందరు ప్రీమియం ను కట్టి తదుపరి ఈ పంట నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లైంట్ M/s. విశ్వం ఎడ్యుకేషనల్ సొసైటీ, దాని నమోదిత కార్యాలయం, ఇ.నం.6-11-1, శ్రీనివాస నగర్, అళ్లగడ్డ, కర్నూలు జిల్లా, A.P. వద్ద కలిగివుండి, రార్జరర్డి మరియు కరస్పాండెంట్ కైపా అశోక్ రాజ్ S/o K.V. సుబ్బారెడ్డి ప్రాతినిధ్యం గలది అయిన M/s. విశ్వం ఎడ్యుకేషనల్ సొసైటీ, A.P. కర్నూలు జిల్లా మరియు కల్లూరు మండలం, లక్ష్మీపురం పంచాయతీ యొక్క దుపాడు గ్రామం వద్ద ఉన్న ఎక.1-00 కొలత భూమి అదంతా తన సంపూర్ణ యజమాని మరియు స్వాధీనకర్తగా ప్రకటించబడ్డునది. మరియు ఒరిజినల్ సేల్ డాక్యుమెంట్‌లు 04.04.1998 తేదీ గల సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.1916/1998, 02.11.2000 తేదీ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 8564/2000, 27.12.2001 తేదీ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 8457/2001 మరియు 15.05.2004 తేదీ గల సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.5033/2004 పోగొట్టుకొన్నట్లు ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు.

సదరు డాక్యుమెంట్‌లు కనుగొన్నవారు ఈ క్రింది సంతకందారుని 7 రోజులలో సంప్రదించవచ్చును మరియు వారిని ఈ దిగువ సంతకందారునికి స్వాధీనం చేయవలెను. తదుపరి ఎవరికైనా/ఏ వ్యక్తి/లు, బ్యాంకీలు/ఆర్థిక సంస్థలు/సదరు వ్యక్తికి సంబంధించి అభ్యంతరం, క్లెమ్, హక్కు, ఆసక్తి, వివాదం ఏ స్వభావానికి సంబంధించినదైనా ఇతడు/ఆమె/వారు దిగువ సంతకందారుని సంప్రదించవలెను. మరియు అతని/అమె/వారి అభ్యంతరం క్లెమ్, హక్కు, ఆసక్తి, వివాదం/లు వివరాల డాక్యుమెంటరీ నిరూపణ ఆధారాలతో దిగువ సంతకందారుని కలుసుకోవలెను. నోటీసు ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోపుగా వారి క్లెమ్‌లను క్రింది సంతకం దారునికి డాక్యుమెంటరీ నిరూపణలతో సహా దాఖలు చేయవలెను. విఫలమైనచో సదరు కంపెనీ అటువంటి అభ్యంతరం, క్లెమ్‌లు/వివరాలు ఎవరివైనా వివాదాలు/వ్యక్తి/వ్యక్తులు మరియు ఆ తర్వాత పరిగణించబడవు. సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు పోగొట్టుకున్న డాక్యుమెంట్లకు సంబంధించి ఎవరితోనైనా ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరు లేదా వ్యవహరించడం చేయరాదని తెలియజేయడమైనది.

సం/- ప్రసాద రావు అప్కారి
న్యాయవాది
ఫ్లాట్ నెం.103, కృష్ణారెడ్డి విల్లా, బ్లాక్ B, ఇ.నం. 1-11-271/D1/103B, గగన్‌విహార్ కాలనీ, భగవంతపురం, వేగంపేట, హైదరాబాద్,
ఇమెయిల్: advprasada.apkari@outlook.com
మొబైల్: 9582795964, 8106795964, 040-35941590

దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్)ను పరిశీలించిన న్యాయమూర్తి

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 7, ప్రభాతవార్తః జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కే ంద్రం, మహిళా ప్రాంగణం (శక్తి సదన్)ను తనిఖీ చేశారు. కార్యాలయానికి సంబందించిన రిజిష్టర్‌లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి మహిళా ప్రాంగణం అవరణలో కాలువ నీటి అపరిశుభ్రత కారణంగా సంబంధిత అధికారికి శుభ్రపరచుకోవాల్సిందిగా అదేశాలు జారీచేశారు. ఈసందర ్భంగా అక్కడ ఉన్నవారికి లీగల్ సర్వీసెస్ యాక్టు 1987 ద్వారా ఉచిత న్యాయం సహాయం పొందుటకు అర్హులన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లి అగ్నిభాధితులకు రెడ్‌క్రాస్ సోసైటి సహాయం

నంద్యాల,హాస్పటల్, నవంబర్ 7,ప్రభాతవార్త: మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో ఈ నెల 5వ తేదీన నక్క సుబ్బుడు, నక్క లింగమయ్య లకు సంభంధించిన రెండు పూరి గుడిసెలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావవడంతో వారు నిరాశ్రయులు అయ్యారు. దీంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటి జిల్లా ప్రసిడెంట్, గవర్నర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాల రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో భాధితులకు 50 కేజీల బియ్యం,రెండు టార్పాల్ పట్టాలు, రెండు దుప్పట్లు, వంటసామాగ్రి,నిత్యావసర వస్తువులను తహసిల్దార్ పి.రమాదేవి చేతుల మీదుగా భాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.జోజిబాబు, మండల సోసైటి చైర్మన్ కె.అమర్నాథ్, వైస్ చైర్మన్ కమలాకర్‌నాయుడు,ట్రెజరర్ సి.శ్రీనువాసులు, కమిటీ సభ్యులు లాల్‌మదార్, మద్దిలేటి, సత్యనారాయణ, వందన వేఖర్, పొన్నపాటి గ్రామపెద్దలు మహేశ్వర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామాలయ దేవాలయంలో 1925 నుండి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి

కర్నూలు విద్య, నవంబర్ 7, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని అతి ప్రాచీన దేవాలయం పేట శ్రీరామాలయం ఇది సుమారు 200 సంవత ్సరాలకు పూర్వమే ఉన్నదని ప్రధాన అర్చకులు శ్రీ మాళిగి హనుమేశాచార్యులు తెలిపారు. గురువారం మెయిన్ బజారులోని రామాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈదేవాలయంలో 1925వ సంవత ్సరం నుండి బ్రహ్మోత ్సవాలు నిర్వహించబడుతున్నాయని అనేక మంది దాతల ద్వారా నిర్వహించబడే ఈబ్రహ్మోత ్సవాలు 100 సంవత ్సరాలు జరుగుతున్న సందర్భంగా శతాబ్ది బ్రహ్మోత్సవాలు 2025 చై త్రమాసంలో అనగా ఏప్రిల్ 2025న నిర్వహించదలిచామని పేర్కొన్నారు. ఈశతాబ్ది ఉత్సవాలతో పాటు ఆలయన జీర్ణోద్ధరణ, నిర్వహణ వంటి విషయాల కోసం దాతలను ప్రత్యేకంగా ఆర్జిస్తున్నామని కోరారు. శ్రీహనుమేశాచార్యులు మాట్లాడుతూ కర్నూలు నగరం నుండి కోడుమూరుకు వెళ్లె దారిలో పాలకుర్తి ఒకమైలు దూరంలో లక్ష్మీరామచంద్రాపురం అనే గ్రామం7-03-1908వ తేదిన ప్లవంగ సంవత ్సరం పాల్గుణ శుద్ధపంచమి శనివారం ప్రతిష్టి జరిగిందని నాటి జిల్లా కలెక్టరు శ్రీరామచంద్రారావు ఆ గ్రామంలో ఉన్న 8 వందల ఎకరముల భూమిలో కర్నూలు పేటలో శ్రీరామువారి దేవాలయానికి రథోత ్సవం మొదలైన కైంకర్యముల నిర్వహణకు 150 ఎకరాల భూమిని పట్టా చేయించారు. ఈ ఆలయపు శతాబ్ది బ్రహ్మోత ్సవాలను ప్రచారం చేయడానికి ప్రతినెల శుక్లనవమినాడు ఊంజల సేవ, శ్రీ సీతారాముల వారి కళ్యాణం వంటి కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈసమావేశంలో కట్టా రాఘవేంద్ర ప్రసాద్, శ్రీమాళిగి భానుప్రకాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

229 గ్రాముల వెండి పంచవాళి వితరణ

బనగానపల్లెరూరల్, నవంబర్7, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి నంద్యాల జిల్లా గడివేముల మండలం గని గ్రామానికి చెందిన ఎన్.శంకర్ దంపతులు గురువారం శ్రీ స్వామి వారికి 220 గ్రాముల వెండి పంచవాళిని తమ వంతు విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడుకు అందజేశారు. ఈ మేరకు దాత దంపతులచే ఆలయ అర్చకులు శ్రీ స్వామివారికి ప్రతే ్యక పూజలు, అభిషేకాలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో దాత దంపతులను తగు విధంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సివిరామన్ జయంతి వేడుకలు

కోవెలకుంట్ల, నవంబరు 7,ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వం హైస్కూలు నందు డాక్టరు సివిరామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించు పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు రాజయ్య రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు.ఈసందర్భముగా అయన మాట్లాడుతూ సివిరామన్ భరత మాత ముద్దుబిడ్డ విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న మొదటి బారతీయుడని తెలిపారు. బౌతికె రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడులు శివ శంఖరరెడ్డి, వి.జహిరాబిలు మాట్లాడుతూ సివిరామన్ ప్రతి విషయాన్ని పరిశీలనాత్మక దృష్టితో చూసేవారని అందుకే సముద్రం నీరు నీలంగా ఎందుకు కనిపిస్తుందని పరిశీలించి కారనాన్ని కనుగొన్న రామన్ ఎపెక్టునుప్రపంచానికి అందించి నోబెల్ పురస్కారము అందుకున్నారు. నాగేశుడు, మల్లికార్జున,శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి శ్రీపతి, సురేష్‌రెడ్డి తిరుపతిరెడ్డి, సుధీర్, అడెం, రమేష్,సుగన,శైలజ ఓబదులేసు,సునీల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ జట్టు పతకాలతో రావాలి-ఎం.పి.

నంద్యాల,నవంబర్ 7,ప్రభాతవార్త,ప్రతినిధి: మంచి ప్రతి ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ జట్టు పతకాలతో తిరిగి రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. గురువారం స్తానిక కార్యాలయంలో ఈ నెల 12 నుండి 16 వరకు జమ్ము కాశ్మీర్ లో జరగబోయే అండర్ 14 బాలబాలికల ఫెన్సింగ్ జాతీయ క్రీడలలో పాల్గొనే జట్టుకు స్పోర్ట్స్ డ్రెస్సును ఎం.పి.బైరెడ్డి శబరి, సీనియర్ టిడిపి నాయకులు బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నారని ఏ.పి.అండర్-14 బాలబాలికల ఫెన్సింగ్ జట్టు జమ్ము కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయిఇ క్రీడల్లో అత్యుతమ ప్రతిభ కనపరిచి స్వర్ణ పతకాలతో రావాలని ఎం.పి.తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనాథ్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వినియోగించుకోవాలి

మంత్రాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం కల్పిసస్తున్న ఉపాధి పనులను తప్పకుండా వినియోగించుకోవాలని,వారివారి సొంత గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పిస్తామని,ఎవరుకూడా వలసలు వెల్లవద్దని ఏపిఓ తిమ్మారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని వగరూరు,సుంకేశ్వరి గ్రామాల్లో గ్రామ ప్రజలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వారి గ్రామాలను వదిలి పిల్లలతో పాటు హైదరాబాద్,బెంగళూరు తదితర సుదూర ప్రాంతాలకు వలసలు వెలుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు.వలసలు వెళితే మీతోపాటు మీ పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు.మీ పిల్లలను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉ ందన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేస్తే గ్రామంలోనే సుమారురూ.300 కూలీ వస్తుంద న్నారు. కావున ఎవరుకూడా వలసలు వెళ్ళకూడదని సెలవిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసి(ఇంజనీరింగ్ కన ్సల్టెంట్)శ్రీనివాసులు,టిఏలు గణేష్,రేణుక ఎఫ్ఏలు గోవర్ధన్,సుధాకర్ పాల్గొన్

అర్హులందరికి దీపం-2 పథకం - జే.సీ డా.నవ్య

: రైస్‌కార్డు ఉన్న వారు ఈ-కేవైసీ చేసుకోవాలి
: సిక్స్ స్టెప్ వెరిఫికేషన్‌తో అర్హత
: దీపం పథకం-2ను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు, నవంబరు 07, ప్రభాతవార్త :

రైస్ కార్డ్ కలిగి అర్హత ఉన్న వారందరూ దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) ను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) కార్యక్రమం పై జాయింట్ కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ ఒకటో తారీకు నుండి దీపం పథకం-2 కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని ఈ పథకాన్ని అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కూడా దీపం పథకం అమల్లో ఉండేది అందుకొరకే ఇప్పుడు ఈ పథకానికి దీపం-2 అని అనడం జరుగుతుందన్నారు. పథకానికి సిక్స్ స్టెప్స్ వాల్యుయేషన్ ఉందని అనగా ల్యాండ్, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, ఇన్కమ్ టాక్స్, ఇంటి పన్ను, తదితర వాటిని పరిగణములోకి తీసుకొని ఆ తర్వాత అర్హత నిర్ణయించడం జరుగుతుందన్నారు. గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ కనెక్షన్ కు రైస్ కార్డును, ఆధార్ కార్డును, అనుసంధానం చేసుకోవాలన్నారు. గ్యాస్ ఏజెన్సీల దగ్గర ఈ కేవైసీ కచ్చితంగా చేసుకోవాలని అన్నారు. 1967 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఎవరు అర్హత కలిగి ఉన్నారు, ఎవరికి అర్హత లేదు అన్న విషయాలను ఈ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. మార్చి నెల 31 వ తారీకు వరకు సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు. సిలిండర్ ఖాళీ కాకముందే బుక్ చేసుకుంటే ఖాళీ సిలిండర్ ఇవ్వనిదే కొత్త సిలిండర్ ఇవ్వడం జరగదని అందుకొరకే ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడే బుక్ చేసుకోవాలని తెలియజేశారు. సిలిండర్ బుకింగ్ ఎప్పటి లాగానే ఆన్లైన్ ద్వారా గాని, నేరుగా ఏజెన్సీ వారి ద్వారా గాని బుక్ చేసుకోవచ్చు అన్నారు. వినియోగదారుల డాటా ప్రభుత్వం వద్దనే ఉంటుంది, అర్హత ఉన్న వారికి ఈ పథకం కచ్చితంగా వర్తిస్తుందని అన్నారు. సిలిండర్ డెలివరీ టైమ్ లో అమౌంట్ చెల్లించవలసి ఉంటుంది, తరువాత వారి ఆధార్ లింక్ కలిగిన బ్యాంకు ఖాతాలో 24 గంటల నుండి 48 గంటలలోపు అమౌంట్ జమ అవుతుందన్నారు. మన జిల్లాలో ఇప్పటివరకు 4,72,851 మంది అర్హత కలిగిన వారు ఉన్నారని. ఇందులో ఈకేవైసీ చేసుకొని సాంకేతిక లోపంతో ఇబ్బంది ఉన్నవారు, ఈ కేవైసీ చేయించుకుంటే వెంటనే ఎలిజబుల్ లిస్టులో వారి పేరు నమోదు అవుతుందన్నారు. ఈ పథకం అమలు చేసే టైం అయిపో యిందని ఎవరు అనుకోవద్దు అన్నారు. లబ్ధిదారులు సిలిండర్ లను ఇంటిలో వంటలకే వినియోగించుకోవాలని, అలా కాకుండా కమర్షియల్ గా వినియోగించుకున్నట్లయితే వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అన్నారు.

వైసీపీ నేతల కబ్జాలను.. నిరూపిస్తాం

- ఎక్కడ గొడవలు జరిగినా మంత్రి టీజీ భరత్‌పై నెపం వేస్తున్నారు
- నిరాధారణమైన ఆరోపణలు చేస్తే కేసులు పెడతాం

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 7, ప్రభాతవార్తః

కర్నూలులో ఎక్కడ గొడవలు జరిగినా మంత్రి టీజీ భరత్‌పై నెట్టే ప్రయత్నం వైసీపీ నేతలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నగరలోని టిడిపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 23వ వార్డు వైసీపీ కార్పొరేటర్ కటారి పల్లవి ఆమె భర్త కటారి సురేష్‌లు చేసిన కబ్జాలపై తమ వద్ద అన్ని సాక్ష్యాలున్నాయన్నారు. వీటిని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఈ విషయంలో అనవసరంగా మంత్రి టీజీ భరత్‌పై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. మంత్రికి కర్నూలు అభివృద్ధిపైనే దృష్టి ఉంది తప్ప ఆయన ఎప్పుడు అవినీతి అక్రమాలను ప్రోత్సహించరు. తప్పుడు ప్రచారం చేస్తే కేసులు పెడతామని తెదేపా కార్పొరేటర్లు హెచ్చరించారు. కర్నూలులో వైసీపీ నేతలు ఎన్ని కబ్జాలు చేశారో నిరూపించేందుకు బహిరంగ చర చ్చకు సిద్ధమన్నారు. శ్రీరామ్ నగర్‌లో నిరుద్యోగులు ఉపాధి కోసం బంకులు వేసుకుంటే చిన్నారులు, మహిళల పేర్లు చెప్పుకొని వైసీపీ నేతలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. తాగుబోతుల గొడవలకు కూడ టిడిపి నేతలు కారణమంటూ చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని చెప్పారు. కర్నూ లు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మేయర్‌కు లేదన్నారు. మిగతావార్డులకు నిధులుకేటాయించకుండా కేవలం తన ఒక్కవార్డుకు మాత్రమే ఆయన నిధులు కేటాయించుకున్నారన్నారు. ఈసమావేశంలో కార్పొరేటర్లు పరమేష్, క్రాంతికిశోర్, ఫరాజ్ ఖాన్, జకియా అక్సారీ, విజయ కుమారి, కైప పద్మలత తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, గున్నా మార్క, స్వామిరెడ్డి, రామాంజనేయులు సుంకన్న, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కేసులకు భయ పడను

నంద్యాల,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి

ఎప్పడో జరిగిన విషయాలకు తాను భయపడను ఎన్నికేసులు పట్టిన తాను భయపడను కోర్టులను తాను గౌరవిస్తానని ఎమ్మెలీ ఇస్సాకు బాష చెప్పారు. 2103లో మశీదు కట్టుతున్న విషయములో చిన్న పాటి వివాదము జరిగిందని అయితే నాడు తాను కేసు నమోదు చేశారు అయితే జమ్మామశీదు నిర్మాణము జరుగుతున్న విషయం ఈ వివాదము జరిగింది అచితే నాడే అవిషయాలపై కేసు కూడా కోట్టి వేశారు కాని నేడు దానిని పునరావృతము చేయడము సంమజము కాదు జామియా మశీదులో తాను ఎలాంటి మిక్సింగ్ చేయలేదు. అందకే తానుకేసులకు భయపడని అయన చెప్పారు.

వెనుక బడ్డ జిల్లాకు సియం సహాకారం చాలా అవసరం-యంపి

నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి

వెనుకబడ్డ జిల్లా అయిన నంద్యాలజిల్లాకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సహకారము చాలా అవసరమని నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిలా్ల డోన్ నియోజక వర్గంలోని బేతంచెర్లలో గురువారము రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వర్చువల (అన్‌లైన్) ద్వారా 220కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంబించారు ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంబోత్సవములో జిల్లా కలెక్టరు రాజకుమారి, నంద్యాల యంపి బైరెడ్డి శబరి, డోన్ యంయల్ఎ కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొనగా యంపి బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమలో వెనుక బడ్డ జిల్లా అయిన నంద్యాల జిల్లాకు ముఖ్యమంత్రి సహాయ, సహకారము ఎంతో అవసరమని సియం చంద్రబాబునాయుడును కోరారు. నాపరాతి పరిశ్రమలు అదికముగా ఉన్న బేతంచెర్ల ప్రాంతంలో నిత్యము విద్యుత్ లోవోల్టేజి సమస్య, కరెంటు కోత అదికముగా ఉండడం వల్ల నాపరాతి పరిశ్రమ యాజమాన్యం ,కార్మికులు ఇబ్బంది పడేవారని 2018-2019లో మీ చేతులమీదుగా ఈ నూతన విద్యుత్‌సబ్ స్టేషన్‌కు శంకస్థాపన చేశారని గత ఐదుఏళ్లు వైసిపి పాలనలో నిర్లక్ష్యం కాబడ్డఈ సబ్‌స్టేషన్‌కు మళ్లి మీరు ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన పరిసానల అనుమతులు మంజూరుచేసి మీ చేతుల మీదుగా ప్రారంబించడము అనందముగా ఉందన్నారు. విద్యుత్ కష్టాలు తొలగించిన మీకు బేతంచెర్ల ప్రాంతం రుణపడి ఉంటుందని బైరెడ్డిశబరి అన్నారు.

ఫోటో స్టూడియోలో షాట్ సర్క్యూట్

:-కాలిపోయిన కెమెరాలు,సిస్టం,ఆల్బమ్‌లు
:-రూ.10 లక్షలు ఆస్థినష్టం
:-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధితుడు

కాచాపురం(మంత్రాలయం),నవంబర్ 7,ప్రభాతవార్త:

మంత్రాలయం మండలం,మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని కాచాపురం గ్రామంలో ఉన్న ఫోటో స్టూడియోలో విద్యుత్ షాట్ సర్క్యూట్ స ంభవించింది.ఈ సంఘటనలో స్టూడియోలో ఉన్న కెమెరాలు,ల్యాప్‌టాప్‌లు,ఆల్బమ్‌లు పూర్తిగా దగ్ధమవ్వడంతో సుమారు రూ.10 లక్షలు నష్టం జరిగింది.వివరాల మేరకు గ్రామంలోని ఏపిజిబి బ్యాంకు ఎదురుగా కెఎంభాష డిజిటల్ ఫోటో స్టూడియో ఉంది.జిలాన్ అనేవ్యక్తి ఫోటోలు దింపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మధ్యాహ్న సమయంలో ఫోటో స్టూడియోలో విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఆకస్మాత్తుగా మంటలు వచ్చాయి.స్థానికులు గమనించి ఫోటో స్టూడియోలో వెళ్ళి గమనించారు.అయితే అప్పటికే స్టూడియోలో ఉన్న కంప్యూటర్ సిస్టం,ల్యాప్‌టాప్‌లు,నాలుగు డిజిటల్ కెమెరాలు,రెండు జిరాక్స్ మిషన్‌లు,పది ఆల్బమ్‌లు మొత్తం కాలి బూడిదయ్యాయి.సుమారు మొత్తం రూ.10 లక్షలు ఆస్థినష్టం సంభవించింది.ప్రభుత్వ అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు జిలాన్ కోరుతున్నాడు.

నేడు మహిళ స్వశక్తి, సమాఖ్యా సంఘాలతో ముఖాముఖి

ఆత్మకూరు,నవంబర్07,ప్రభాతవార్త:

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నేడు పట్టణం లోని మార్కెట్‌యార్డు నందు ఉదయం 10గంటలకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మహిళా స్వశక్తి సంఘాలు, సమాఖ్యాలతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ ముఖాముఖి సమావేశానికి పట్టణంలోని పొదుపు సంఘాల సభ్యులు, ఎన్‌డిఏ కూటమి శ్రేణులు హజరు కావాలని నిర్వహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

అభివృద్ధికి పెద్దపీట వేసిన టీడీపీ ప్రభుత్వం..

- గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి పరుస్తాం
- ప్రతి గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి
- గడివేములలో త్వరలోనే బైపాస్ పనులు ప్రారంభిస్తాం
- అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులు పూర్తి చేస్తాం
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



గడివేముల, నవంబర్07, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గురువారం గడివేముల మండలంలోని బూజునూరు, మంచాలకట్ట గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకే కేంద్రాలు, హెల్త్ సెంటర్‌ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచాలకట్ట గ్రామంలో రూ.38.40 లక్షలతో సచివాలయం, రూ.23.94 లక్షలతో ఆర్‌బీకే కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో హెల్త్ సెంటర్‌లను, బూజునూరు గ్రామంలో రూ.38.40 లక్షలతో సచివాలయం, రూ.23.94 లక్షలతో ఆర్‌బీకే కేంద్రం ఏర్పాటు చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. అలాగే మూడు పంచాయతీలకు మంజూరైన మూడు ట్రాక్టర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పరుగులు పెడుతుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. పింఛన్ పెంపు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక విధానం అమలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను సీఎం చంద్రబాబునాయుడు నెరవేరుస్తారన్నారు. గడివేములలో బైపాస రోడ్డుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో మరమ్మతులకు గురై ఇప్పటికి కూడా పనులు పూర్తి గాకుండా మరమ్మతులకు నోచుకోని అలగనూరు రిజర్వాయర్ పనులను సంబంధిత ఇరిగేషన్ మంత్రితో మాట్లాడానని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. గడివేముల మండలంలో రెండు కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద పలు అభివృద్ధి పనులను ప్రారంభించామని, త్వరలోనే పూర్తి చేస్తారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ ప్రభుత్వం హయాంలో ఓర్వకల్‌లో డ్రోన్ హబ్ ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. గ్రామాల, మండలాల అభివృద్ధికి టీడీపీ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు వంగాల మురళీధర్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బూజునూరు పంట రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్త, టీడీపీ నాయకులు దుర్వేసి విజయభాస్కర్‌యాదవ్, అంగజాల కృష్ణయాదవ్, అంగజాల శ్రీనివాసయాదవ్, బిలకలగూడూరు సుదర్శన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, బొల్లవరం సుభద్రమ్మ, పెసరవాయి వడ్డ లక్ష్మిదేవి, గని హర్షవర్ధన్ , గడిగరేవుల సిద్ధం శ్రీనివాసులు, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి, కత్తి శివారెడ్డి, ఎల్‌కె తాండ రాజునాయక్, వై.కె.తాండ మధనాయక్, తలముడిపి పీహెచ్‌సీ డాక్టర్ చిన్నమద్దిలేటి, బూజునూరు కొత్తబోయిన మల్లికార్జున, చిన్నమునిశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లిగడ్డల ధరలు పైపైకి.... వినియోగదారుడిపై భారం

కర్నూలు అర్బన్, నంబర్ 7, ప్రభాతవార్తః

ప్రతి వంటకంలో నిత్యం వాడే ఉల్లిగడ్డలు కొనక తప్పనిపరిస్థితి. ప్రధానంగా వినియోగదారుడి నడ్డివిరుస్తున్న ఉల్లిగడ్డల ధరలు. గతవారం బహిరంగమార్కెట్‌లో నాణ్యమైన ఉల్లిధర కిలో రూ.25ల నుండి రూ.30లకు దొరికే పరిస్థితి ఉండేది అనుహ్యాగా ఈరోజు రూ.45 నుంచి రూ.50లకు ధర పలకడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కర్నూలు జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి కూడ కర్నూలు మార్కెట్‌యార్డుకు అధికంగా ఉల్లిగడ్డలు వస్తున్నా గత 20 రోజుల నుండి మార్కెట్‌యార్డులో జరుగుతున్న పరిస్థితులు కూడ అందరికి విధితమే. అయితే ఇంత సరుకు వచ్చినా కూడ ఉల్లిగడ్డల ధరల ఇంతరేటు పలుకుతుండడంతో వినియోగదారులు విస్మయానికి గురవుతున్నారు. కొన్ని చోట్ల కమిషన్ ఏజెంట్లు నాణ్యమైన గడ్డలకు మోస్తరుగా మంచి ధర రాయడం, కొంచెం బాగలేకున్నా తక్కువ ధరకు రాయడం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. ఈరోజు క్వింటా ధర అత్యధికంగా రూ.4,888లు పలకడం మార్కెట్‌యార్డులో ఈసీజన్‌లో ప్రథమం. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డుకు అత్యధికంగా ఉల్లిగడ్డలు వస్తున్న కూడ ధరలు నిలకడగా ఉండకపోవడం వినియోగదారుడికి ప్రజలకు అశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇందులో భాగంగా అత్యధికంగా ధర పలికిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధర పలికిన రైతులు నిర్ఘాంతపోతున్నారు. దీనికి ప్రధానంగా వ్యాపారస్థులు, ఎందువల్ల ఉల్లిగడ్డల ధరలు ఎగబాకుతున్నాయని వినియోగదారులు అర్థం కాక ఆశ్చర్యపడుతున్నారు.

ఆటో బైకు డీ యువకుడు మృతి

క్రిష్ణగిరి,నవంబర్7,ప్రభాతవార్త

మండల పరిదిలోని లక్కసాగరం ఆలంకొండ గ్రామాల మద్యలో ఆటో,బైకు డీ కొన్న ప్రమాదంలో ఆలంకొండ గ్రామానికి చెందిన చాకలి చిరంజీవి(15) అనే యువకుడు మృతి చెందినాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుదవారం కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖలీల్‌భాషా ఆటోలో కూలీలను ఎక్కించుకొని లక్కసాగరం వైపు ఆలంకొండకు వస్తుండగా చాకలి చిరంజీవి బైకుతో వస్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నది.ఆటో డీ కొట్టడంతో బైకుపై నుంచి క్రింద పడిపోయాడు.గాయాల పాలు అయిన బాదితుడిని డోన్ ఆసు పత్రికి తరలించి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ డాక్టర్లు పరిక్షించి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడి తల్లి చాకలి రాజేశ్వరి ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సలకలకొండ గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

ఆదోని,నవంబరు 7,ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకలకొండ గ్రామాన్ని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్యలను గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా అని హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ మాతా,శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈయన వెంట పలువురు అధికారులు వున్నారు.

ఎమ్మెల్సీ ఇస్సాకు బాషపై కేసు నమోదు

నంద్యాల,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి

ఎమ్మెల్సీ ఇస్సాకు బాషపై నంద్యాల ఒకట పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నమోదు చేశారు.బాదితుడు 11 ఏళ్లుగా సుదీర్గ పోరాటము చేయడముతో ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. బాదతుడుఇతనపై నమోదు అయిన అక్రమ కేసు కొట్టివేయడముతో కేసు నమోదుకు పోలీసులు నిరాకరించడముతో కోర్టును అశ్రయించడముతో కోర్టు కేసు నమోదు చేశారు ఈయనతో పాటు సిఐ మంజునాధరెడ్డి అర్కెఫంక్షన్‌హాలు అదినేత రసూల్‌ఖాన్ మరో ఇద్దరి(అఇద్దరు మృతి చెందారు) తో కలిపి ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

లారీ కారు ఢీ

- ఒకరు మృతి

కొలిమిగుండ్ల, నవంబర్7, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం-రామాపురం గ్రామాల మధ్య గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. బనగానపల్లె నుండి తాడిపత్రి వైపు వెలుతున్న లారీని నంద్యాల వైపు వెలుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి వివరాలు సేకరిస్తున్నారు. కాగా ఈ ప్రమాదంలో గురుప్రసాద్ అనే వ్యక్తి మృతి చెందినట్లు సీఐ రమేష్‌బాబు తెలియజేశారు.

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

- క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 7, ప్రభాతవార్తః

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అనే నినాదాలతో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నుండి కలెక్టరు కార్యాలయం వద్ద ఉన్న మహాత్మగాందీ విగ్రహం వరకు క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తికి వారి ఇంటి వద్దనే బ్రెస్ట్ ఓరల్ మరియు సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలను శిక్షణ పొందిన వైద్య నిపుణులు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు మరియు ఆశాలు ఈప్రక్రియను అందించగా, పట్టణ ప్రాంతాల్లో యూపిహెచ్‌సి స్టాఫ్ నర్సులు మరియు ఎఎన్ఎంలు ఈ స్క్రీనింగ్‌లను పర్యవేక్షిస్తారు. లక్షణాలున్న కేసులను పిహెచ్‌సికి రిఫెర్ చేసి మరింత పరీక్షా చేయబడతాయి. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే అండ్ ఎన్‌సిడి ప్రొగ్రామ్ ఆఫీసర్ హేమలత, డా.ఉమా, డిపిఎంఓ, డిపిఓ విజయరాజు, డెమో శ్రీనివాసులు ఏపీడిమలజిస్టు వేణుగోపాల్, డిసిఎం ప్రసాద్, రీజినల్ ఫిమేల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి

- గుడి నిర్మాణానికి స్థలం వితరణ

బనగానపల్లెరూరల్, నవంబర్7, ప్రభాతవార్త:

బనగానపల్లె నియోజకవర్గ బీజేసీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ మేరకు కర్నూలు - నందికొట్కూరు రహదారిలో గల సూదిరెడ్డిపల్లి లోని ఉమామహేశ్వరినగర్‌లో సుమారు రూ.2కోట్లు విలువ చేసే తన సొంత స్థలం 9.30సెంట్ల స్థలాన్ని గుడి నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ మేరకు కార్తీకమాసం మొదలైన సందర్భంగా గుడి నిర్మాణానికి విరాళంగా ఇచ్చిన స్థలంలో భూమిపూజను బీవీ సుబ్బారెడ్డితోపాటు పలువురు కాలనీవాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గుడి నిర్మాణానికి తమ వంతు విరాళంగా 9.30సెంట్లు దాదాపుగా రూ.2కోట్లు విలువ చేసే స్థలాన్ని తమ వంతు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఆ పరమేశ్వరుడి కృపకటాక్షాలు కాలనీవాసుల పై ఉండాలని, ఆ పరమేశ్వరుడు అందరికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే గుడి నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిఒక్క హిందువు శివారాధన చేయాలని తద్వారా ఆ పరమేశ్వరుడు ప్రపంచంలో ఉన్న హిందు బంధువులను ఆశీర్వదించాలని ఆయన భగవంతుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రమణ, బిల్డర్ బసప్ప, బళ్లారి శ్రీనివాసులు, పవన్ కుమార్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.